తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 220
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 24-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories

Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



2లో

# కవితకు మరో 3రోజులు కస్టడీ

## ఇది రాజకీయ కేసు.. న్యాయ పోరాటం చేస్తా
## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఢిల్లీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈడీ కస్టడీ ముగిసింది. విచారణ నిమిత్తం గతంలో వారం రోజుల పాటు కోర్టు ఇచ్చిన కస్టడీ శనివారంతో ముగియడంతో మరోసారి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో ఆమెను అధికారులు హాజరుపరిచారు. కవితను మరో 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరారు. కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించిన ఈడీ న్యాయవాది, కస్టడీ పొడిగిస్తే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు మరికొందరిని కవితతో కలిసి విచారించనున్నట్లు చెప్పారు. కవిత న్యాయవాదులు, ఇటు ఈడీ న్యాయవాదుల వాదనాలు విన్న కోర్టు ఆమె కస్టడీని మరో మూడు రోజులు పొడిగిస్తూ తీర్పు వెలువరించింది. ఈ నెల 26వ తేదీ వరకు ఆమె ఈడీ కస్టడీలో ఉండనున్నారు. ఈడీ అధికారులు ఐదు రోజుల కస్టడీని కోరగా రౌస్ అవెన్యూ కోర్టు మూడ్రోజుల కస్టడీకి మాత్రమే అనుమతించింది.

# జైలు నుంచి పాలన సాధ్యమేనా



**జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 23:**

మద్యం పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు. గురువారం సాయంత్రం సమయంలో సీఎం నివాసంలో ఈడీ బృందం ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. సీఎం పదవిలో కొనసాగుతుండగా అరెస్ట్ అయిన తొలి ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్. . ఎన్డీయేయేతర పక్షాలన్నీ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును తీవ్రంగా ఖండించాయి. అయితే, ఢిల్లీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అతిషి మాట్లాడుతూ.. కేజ్రీవాలే ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉంటారు. అవసరమైతే జైలు నుంచి ప్రభుత్వాన్ని నడగలరని చెప్పారు. ఇది సాధ్యమేనా ? చట్టం ఏం చెబుతోంది ?ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేసే అవకాశం కనిపించడం లేదు. ఆయన జైలు నుంచే పరిపాలన చేస్తారని ఆప్ వర్గాలు ప్రకటించాయి. సీఎం పదవిలో ఉంటూ అరస్టయిన మొదటి వ్యక్తిగా అరవింద్ కేజ్రీవాల్ నిలిచారు. గతంలో బీహార్ సీఎంగా ఉన్నప్పుడు లాలూప్రసాద్పై అరెస్టు వారెంట్ జారీ అయ్యింది. అయితే ఆయన సీఎం పదవికి రాజీనామా చేసి తన భార్య రబ్రిదేవికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల అరస్టయిన హేమంత్ సోరెన్ కూడా అరెస్టుకు ముందు సీఎం పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు సీఎంగా ఉన్నప్పుడే జయలలితకు

...మిగతాది 2 లో



## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి, ప్రస్థుత శాసన సభ్యుడు పద్మారావు గౌడ్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ సీనియర్ నేతగా నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు పార్టీకి విధేయుడుగా వున్న పద్మారావు గౌడ్ అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. సికింద్రాబాద్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన నిబద్ధతకలిగిన స్థానిక నేతగా ఆ ప్రాంత ప్రజలు బస్తీవాసులందరికీ పజ్జన్నగా ఆదరాభిమానాలు పొందిన పద్మారావు గౌడ్ ను సరియైన అభ్యర్థిగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అందరి ఏకాభిప్రాయం మేరకు బరిలోకి దింపాలని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు.



## 21కి పెరిగిన కల్తీ మద్యం మరణాలు

**జయభేరి, చండీఘర్, మార్చ్ 23:**

పంజాబ్ రాష్ట్రంలోని సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం వ్యవహారం మరోసారి కలకలం రేపుతోంది. కల్తీ మద్యం సేవించి పదుల సంఖ్యలో ఆసుపత్రిలో చేరుతున్నారు. వారిలో ఇప్పటి వరకూ 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.సంగ్రూర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇథనాల్ కలిపిన నకిలీ మద్యం సేవించి కనీసం 40 మంది ఆసుపత్రిలో చేరారు. అందులో మార్చి 20 బుధవారం నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఆ మరుసటి రోజు అంటే గురువారం నాడు పాటియాలాలోని రాజింద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మరణించారు. శుక్రవారం మరో 8 మంది, శనివారం ఐదుగురు చనిపోయారు. దీంతో కల్తీ మద్యం కారణంగా మరణించిన వారి సంఖ్య 21కి పెరిగినట్లు సంగ్రూర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు.కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే కల్తీ మద్యం కారణంగా 20 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర కలకలం రేపుతోంది. మరోవైపు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకూ ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.కాగా, గతంలో కూడా రాష్ట్రంలో కల్తీ మద్యం సేవించి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 2023లో సంగ్రూర్లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు. అదేవిధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.

## డ్రగ్స్పై పోలీసులు ఉక్కుపాదం


**జయభేరి, హైదరాబాద్, మార్చి 23:**

హైదరాబాద్లో డ్రగ్స్పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. సరఫరా చేస్తున్న వారితోపాటు వినియోగిస్తున్న వారిని కూడా పట్టుకుంటున్నారు. అద్దె టైంలో బార్లు, హుక్కా సెంటర్లు, పబ్లపై నిఘా పెట్టి తేడా వస్తే తాటతీస్తున్నారు. డ్రగ్స్ను కట్టడి చేసే ప్రక్రియలో భాగంగా నిబంధనలను ఉల్లంఘిస్తున్న గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్పై SOT పోలీసుల దాడి చేసారు. మాదాపూర్ పోలీసుల బృందం గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్లో సోదాలు చేశారు. అక్కడ అంతా రూల్స్కు వ్యతిరేకంగా ఉందని యజమాని

...మిగతాది 2 లో




## కాల్పులతో దద్దరిల్లిన మాస్కో



2లో

## 5 ఎకరాల వరకే రైతుబంధు



- అది కూడా సీజన్ చివర్లో..
- కొత్త విధివిధానాలు ఇవేనా..?

**జయభేరి, భద్రాద్రి భువనగిరి :**

రైతుబంధు పథకానికి సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త విధివిధానాలు తయారు చేసే పనిలో నిమగ్నమైంది. గత ప్రభుత్వం హయాంలో రైతుబంధు పేరుతో చాలా వరకు డబ్బులు వృథా అయ్యాయని.. ఈసారి అలా కాకుండా అర్హులైన రైతులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు.. 5 ఎకరాల వరకే రైతుబంధు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా సీజన్ మొదట్లో కాకుండా చివర్లో ఇవ్వాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. సంచలన నిర్ణయాలతో పాలన సాగిస్తోన్న రేవంత్ రెడ్డి

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## మరో 3రోజులు కస్టడీ

కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించిన ఈడీ న్యాయవాది కవిత కుటుంబ సభ్యులకు సంబంధించి వివరాలు వెల్లడించలేదని చెప్పారు. కుటుంబ సభ్యుల వ్యాపార లావాదేవీలపై విచారణ జరుపుతున్నామని తెలిపారు. మద్యం కేసులో సమీర్ మహేంద్రును విచారించాల్సి ఉందని, మేకా శరణ్ నివాసంలో సోదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని వెల్లడించారు. ఇక మద్యం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఇప్పటికే కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. కేజ్రీవాల్ , కవితను ఒకేసారి ప్రశ్నించే యోచనలో ఈడీ అధికారులు ఉన్నారు. ఇద్దరినీ కలిపి ప్రశ్నించేందుకు కవిత కస్టడీ పొడిగింపు కోరగా కోర్టు అనుమతించింది. మద్యం కుంభకోణం కేసులో ఈడీ దూకుడు పెంచింది. హైదరాబాద్లోని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బంధువుల ఇళ్లలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు చేస్తున్నారు. శనివారం ఉదయం నుంచి ఆమె భర్త అనిల్ కుమార్ బంధువుల నివాసాల్లోనూ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. మాదాపూర్‌లోని డీఎస్ఆర్ రేగంటి అపార్ట్ మెంట్స్‌లో ఉన్న కవిత దగ్గర బంధువు అఖిల ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈడీ విచారణపై ఎమ్మెల్సీ కవిత అసహనం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కేసు అని, తప్పుడు కేసని, ఉద్దేశపూర్వకంగా పెట్టిన కేసన్నారు. తన అరెస్టు పూర్తిగా చట్ట విరుద్ధమని తెలిపారు. కోర్టులో న్యాయపోరాటం చేస్తామన్నారు. కస్టడీ ముగియడంతో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనను ఈడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. తనపై పెట్టిన కేసులపై న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు.

## జైలు నుంచి పాలన సాధ్యమేనా

శిక్ష పడింది. దీంతో ఆమె సీఎం పదవిని కోల్పోయారు. చట్టప్రకారం శిక్ష పడ్డాక పదవిని కోల్పోతారు. జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం అనేది ఇబ్బందికరమైన విషయమే అయినా.. ముఖ్యమంత్రిని జైలు నుంచి పాలన చేయొద్దని అడ్డుకునే చట్టం, నియమం ఏదీ లేదు. అయితే, జైలుకు వెళితే.. జైలులో నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఎవరైనా జైలుకు వెళితే రాజీనామా చేయాల్సి ఉంటుందని ఎక్కడా పేర్కొనలేదు. చట్టం ప్రకారం.. ముఖ్యమంత్రి ఏదోఒక కేసులో దోషిగా తేలితేనే ఆయనపై అనర్హత వేటు పడుతుంది. అరవింద్ కేజ్రీవాల్ కేసులో ఎలాంటి శిక్షపడలేదు. ఒకవేళ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేసినా ఎమ్మెల్యేగా కొనసాగుతారు. చట్టం ప్రకారం.. క్రిమినల్ కేసులో రెండేళ్లు, అంతకంటే ఎక్కువ శిక్షపడిన ఎమ్మెల్యే, ఎంపీపై అనర్హత వేటు పడుతుంది. కేజ్రీవాల్ సీఎంగా రాజీనామా చేయరని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్, మంత్రి అతిషితో పాటు పలువురు ఆప్ నేతలు చెబుతున్నారు. జైలు నియమాల ప్రకారం.. జైలులో ఉన్న ప్రతిఒక్కరు తన బంధువులు, స్నేహితులను వారానికి రెండు సార్లు కలిసే అవకాశం ఉంటుంది. ఏదైనా ప్రభుత్వ పత్రంలో సంతకం చేయడానికి కోర్టు అనుమతి తప్పనిసరకేజ్రీవాల్ కు న్యాయపరమైన ఊరట లభించకపోతే జైలులోనే ఉండాల్సి వస్తుంది. సీఎంగా పరిపాలన చేయవచ్చు. గతంలో అరెస్ట్ కావాల్సిన వారు ముందుగానే రాజీనామా చేశారు. అసలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నేతను అరెస్టు చేయవచ్చా అంటే.. చట్టపరమైన అడ్డంకులేమీ లేవని.. రాజ్యాంగపరమైన రక్షణ ఏదీ లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిని మాత్రమే పదవిలో ఉన్నప్పుడు అరెస్టు చేయడానికి వీలు లేదు. ఆర్టికల్ 361 ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు అధికార విధులకు సంబంధించి కోర్టులకు జవాబుదారీగా ఉండరు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఈ రక్షణ ఉండదు. చట్టం ముందు అందరూ సమానమే అనేది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రికి కూడా వర్తిస్తుంది. కాబట్టి, ముఖ్యమంత్రిని అరెస్టు చేయడానికి చట్టపరంగా అవకాశం ఉందని న్యాయనిపుణులు చెప్తున్నారు.కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయకపోతే ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నమవనున్నాయనే పరిస్థితులపై కేంద్ర హోంమంత్రిత్వశాఖ పరిశీలిస్తోంది. గతంలో ముఖ్యమంత్రులు జైలు నుంచి బాధ్యతలు చేపట్టిన సందర్భం లేదని తెలిపారు. జైలు నిబంధనల్లో అలాంటి ప్రస్తావన లేదని, జైలులో ప్రతిదీ మాన్యువల్ ప్రకారం జరుగుతుందని ఆయన వివరించారు. కాగా ఆప్ కీలక నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ప్రస్తుతం జైలులోనే ఉన్నారు. ఆయన అరెస్టు అయిన తర్వాత డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీలో ప్రజా ప్రభుత్వమే ఉన్నప్పటికీ.. అధికారాలు పరిమితం. ప్రతీ విషయంలోనూ ఎల్జీ తీసుకునే నిర్ణయం కీలకం. ఇప్పుడు ఎల్జీ ఏం చేస్తారన్నది ఆసక్తికరం.

## డ్రగ్స్పై పోలీసులు ఉక్కుపాదం

అబ్దుల్ ఫరీద్తో పాటు మరో ఆరుగురిపై కేస్ నమోదు చేశారు. ప్రస్తుతం యజమాని అబ్దుల్ ఫరీద్ పరారీలో ఉన్నాడు. అతని కోసం గాలిస్తున్నారు. మరోవైపు డ్రగ్స్ వాడటమే కాకుండా సరఫరా చేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ను పోలీసులు పట్టుకున్నారు.SOT బాలానగర్ బృందం మాదాపూర్ PS పరిధిలోని ఖానెమెట్ హాస్టల్లో ఉంటున్న ఫణికిరణ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 1.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఫణికుమార్ను పోలీసులు విచారించగా అతను ఏపీలోని రావుపాలెం వాసిగా గుర్తించారు. గతంలో కూడా ఇతనిపై కేసులు ఉన్నట్టు తేలింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదై అరెస్టు కూడా అయ్యాడు. జైలుకు వెళ్లి వచ్చినా ఫణి తన బుద్ధి మార్చుకోలేదు. వైజాగ్ నుంచి గంజాయి తీసుకొచ్చి వ్యాపారం చేస్తున్నాడు. తీసుకొచ్చిన గంజాయిని చిన్న ప్యాకెట్లుగా మార్చి అవసరమైన వ్యక్తులకు అమ్మడం మొదలు పెట్టాడు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు మాదక ద్రవ్యాల సరఫరానువ్యాపారంగా మార్చుకుంటున్నారని పోలీసులు చెప్పారు. శుక్రవారం జీడిమెట్లలో వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు సంచలన విషయాలు వెలుగులోకి తీసుకొచ్చారు. అక్రమ సంపాదనకు అలవాటు అల్ఫజోలంను తయారు చేసి అమ్ముతూ కిరణ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని ఆస్తులను ఇప్పుడు జప్తు చేశారు. 2021 నుంచి ఈ దందా సాగిస్తున్నాడు. ఇండస్ట్రియల్ ఏరియాల్లో కెమికల్ కంపెనీ పేరిట నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తున్నాడు. 2023 డిసెంబర్ 27న పోలీసులకు చిక్కాడు. కేసును పూర్తిగా దర్యాప్తు చేసిన అధికారులు అతనిపై, అతని భార్య పేరు మీద ఉన్న 68లక్షల 50వేల విలువ గల ఆస్తులు జప్తు చేశారు. వారికి సంబందించిన బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఎవరైనా అక్రమంగా సంపాదించి ఆస్తులుగానీ, వేరే ఏదైనా ప్రాపర్టీ కోసం వెచ్చించినా చట్ట ప్రకారం ఆస్తులన్నీ ప్రభుత్వపరం చేస్తామని తెలిపారు పోలీసులు.చిత్తూరు జిల్లా పలమనేరులో కూడా భారీగా గంజాయి చిక్కింది. బైరెడ్డిపల్లి మండలం కైగల్ గ్రామ వద్ద ఆటోలో తరలిస్తున్న 10 కేజీల గంజాయి పోలీసులు సీజ్ చేశారు. ఆటోతో పాటు ఏడుగురిని అరెస్ట్ చేసి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. పలమనేరు నుంచి అక్రమ రవాణా చేస్తూ బైరెడ్డిపల్లి వీకోట గ్రామాలలో ఈ ముఠా అమ్ముతోంది. తుని నుంచి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ చిక్కిందీ ముఠా.

## 5 ఎకరాల వరకే రైతుబంధు

సర్కార్..రైతు బంధు విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో చెట్లు పుట్టలు, రోడ్లు, గుట్టలకు, పెద్ద పెద్ద భూస్వాములకు రైతుబంధు డబ్బులు ఇచ్చారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు భరోసా కోసం కఠినమైన విధివిధానాలు రూపించే పనిలో నిమగ్నమైంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన నిరుపేదలకే పథకాలు అందాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి సర్కార్..రైతు బంధు పెట్టుబడి విషయంలోనూ అదే టార్గెట్ పెట్టుకుంది. ముందు నుంచి రైతుబంధును ఐదెకరాలకు పరిమితి విధించాలన్న ఆలోచనలో ఉన్న ప్రభుత్వం..ఆ మేరకే విధివిధానాలు రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది.రైతు భరోసాకు 5 ఎకరాల పరిమితి విధించనున్నట్టు వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాటికి బలం చేకూరుస్తున్నాయి. దీంతో..కేవలం 5 ఎకరాల స్థలం ఉన్నవారికే.. అది కూడా సాగు చేసే స్థలానికి మాత్రమే ఇవ్వాలని విధివిధానాలు తయారు చేస్తున్నట్టు సమాచారం. అది కూడా.. వ్యవసాయ పనులు మొదలయ్యే ముందు కాకుండా సీజన్ చివరలో పంట సాయం అందించే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. ఇప్పటికే ఐదు ఎకరాల వరకు రైతుబంధు నగదును అన్నదాతల అకౌంట్లలో ప్రభుత్వం..దశలవారిగా ఇప్పటికే జమ చేసింది. కాగా.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నడుస్తుండగా..ఎలక్షన్లు పూర్తయిన వెంటనే రైతుబంధుకు సంబంధించిన కొత్త విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనున్నట్టు తెలుస్తోంది.

# కాల్పులతో దద్దరిల్లిన మాస్కో

జయభేరి, హైదరాబాద్, మార్చి 23:





రష్యా రాజధాని మాస్కో కాల్పుల మోతతో దద్దరిల్లింది. శుక్రవారం సాయంత్రం నగర శివార్లలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. మిలటరీ దుస్తుల్లో వచ్చిన సాయుధులు మెషిన్గన్లతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 60మందికి పైనే చనిపోయినట్లు... వందమందికిపైగా గాయాలైనట్లు రష్యన్ అధికార వర్గాలు ధృవీకరించాయి. రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ “పిక్నిక్” కాన్సర్ట్ మొదలవడానికి ముందు ఈ ఘటన జరిగింది. ఉగ్రవాద సంస్థ ఐసిస్ ఈ దాడులకు పాల్పడినట్లు భావిస్తున్నారు.సాయంత్రం వరకూ ప్రశాంతంగా మాస్కో..వాయువ్య ప్రాంతం ఒక్కసారిగా భీతావహంగా మారింది. మిలటరీ దుస్తుల్లో వచ్చిన ఐదుగురు సాయుధులు హాలు వద్దకు వస్తూనే మెషిన్గన్లతో కాల్పులు జరిపారని... ఆ తర్వాత హాలులోకి వచ్చి గ్రెనేడ్లను విసిరారని రష్యన్ అధికారిక న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ప్రజలు ప్రాణ భయంతో క్రాకస్ సిటీ హాల్ సమీపంలోని బ్రిడ్జిపై పరిగెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో కనిపించాయి. బాంబుల ధాటికి క్రాకస్ హాలు కూడా మంటల్లో చిక్కుకుంది. ఎగిసిపడుతున్న జ్వాలలు, కమ్ముకున్న పొగతో కూడిన వీడియోలు కనిపిస్తున్నాయి.దాడి జరిగిన వెంటనే రష్యన్ అధికార వర్గాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్లు రంగంలోకి దిగి గాయపడ్డ వారిని ఆసుపత్రులకు చేరుస్తున్నారు. 70 అంబులెన్సులను క్రాకస్ సిటీ హాల్ వద్దకు పంపారు. ఇంకోవైపు మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్లు వినియోగిస్తున్నారు. మంటల ధాటికి కన్సర్ట్ హాలు పైకప్పు కూలిపోయింది.మాస్కోలో జరిగిన దాడులకు తామే బాధ్యులమంటూ ఉగ్ర సంస్థ ఐసిస్ ప్రకటించింది. ఐసిస్కు అనుబంధంగా ఉండే న్యూస్ ఏజెన్సీ అమఖ్ తమ టెలిగ్రామ్ చానల్లో ఈ విషయాన్ని ప్రకటించింది. దాడి తామే చేశామని ISIS ఓ నోట్ విడుదల చేసింది. అయితే దీనికి సంబంధించిన ఆధారాలేవీ వాళ్లు ఇవ్వలేదు. దాడి ఎవరు చేశారనే దానిని రష్యా ఇంతవరకూ అధికారికంగా ధృవీకరించలేదు. రష్యాలో బాంబుల మోత వినగానే అమెరికా వెంటనే స్పందించింది. ఈ దాడితో యుక్రెయిన్కు ఎలాంటి సంబంధం లేదని వాళ్లని వెనుకేసుకొచ్చింది. అమెరికా అధ్యక్షుడు బైడెల్ జాతీయ భద్రతా కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ యుక్రెయిన్ ఇందులో పాల్గొన్నట్లుగా తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. యుక్రెయిన్ మిలటరీ వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. తమకు ఈ దాడితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాయి. రష్యా తమపై చేస్తున్న ఆక్రమణకు, దురాగతాలకు ఈ దాడులను రష్యా ఒక సాకుగా వాడుకుంటుందని యుక్రెయిన్ ఆందోళన వ్యక్తం చేసింది.మాస్కోలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని అమెరికా తమ పౌరలను ముందే హెచ్చరించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మాస్కోలో జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉంది... అమెరికన్లు ఎవరూ గుంపులుగా బయటకు పోవద్దనే సందేశాన్ని మర్చి 7న మాస్కోలోని అమెరికన్ ఎంబసీ పంపింది. ఉగ్రవాద దాడుల సమాచారం అమెరికాకు ముందే ఎలా వచ్చిందని రష్యన్ నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. దాడి సమాచారాన్ని వెంటనే అధ్యక్షుడికి చేరవేశారు. పుతిన్ ఇంకా దీనిపై స్పందించలేదు. అయితే శుక్రవారం రష్యన్ ఫెడరల్ సెక్యూరిటీ ఏజన్సీ సమావేశంలో మాట్లాడిన పుతిన్ అమెరికా దాడుల విషయంపై తమ పౌరులకు సందేశం పంపడం రెచ్చగొట్టేవిధంగా ఉందని వ్యాఖ్యానించారు.రష్యాలో జరిగిన ఈ దాడి 2008లో ముంబైలో జరిగిన 26/11 గుర్తుకు తెచ్చింది. అప్పుడు కూడా సముద్ర మార్గం ద్వారా వచ్చిన దుండగులు ముంబైలోని తాజ్ హోటల్తో, నారీమన్ హౌస్, ట్రైడెంట్ హోటల్, చత్రపతి శివాజీ టెర్మినస్ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 166మంది చనిపోగా 300మందికి పైగా గాయపడ్డారు. ఇవాళ దాడిలో ఐదుగురు దుండగులు కాల్పులకు తెగబడ్డారు. గడచిన 20 ఏళ్లలో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి. 2004లో ఓ స్కూల్లోకి చెచెన్యా సాయుధ బలగాలు చొరబడి వెయ్యిమంది విద్యార్థులను బందీలుగా పట్టుకున్నాయి. అప్పుడు జరిగిన కాల్పుల్లో దాదాపు 200మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.రష్యాలోని మాస్కోలో అర్ధరాత్రి కాల్పులు సంచలనం సృష్టించాయి. ఇప్పటి వరకూ 60 మంది ప్రాణాలు కోల్పోయారు. వంద మంది తీవ్రంగా గాయపడ్డారు. మాస్కోలోని కాన్సర్ట్ హాల్లో ఈ కాల్పులు జరిగాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. X వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఉగ్రదాడుల్ని ఖండించారు. భారత్ ఎప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. రష్యాకి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. "మాస్కోలో జరిగిన ఉగ్రదాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధితుల కుటుంబాలకు మా ప్రగాఢ సంతాపం. ఈ విపత్కర సమయంలో రష్యా ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు మేం అండగా నిలబడతాం"

**ప్రధాని నరేంద్ర మోదీ**

మార్చి 22వ తేదీన రాత్రి కొంత మంది దుండగులు మాస్కోలోని కాన్సర్ట్ హాల్లోకి చొరబడ్డారు. అప్పటికే ఆ హాల్ కిక్కిరిసి ఉంది. ఉన్నట్టుండి అక్కడి వాళ్లపై కాల్పులకు తెగబడ్డారు. ఎవరికీ అనుమానం రాకుండా మిలిటరీ దుస్తుల్లో వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో 60 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పుల ధాటికి పైకప్పు ఊడి పడిపోయింది. ఈ దాడి చేసింది తామేనని ఐసిస్ ప్రకటించింది. సోషల్ మీడియా అకౌంట్స్లో పోస్ట్ కూడా పెట్టింది. నిజానికి నెల రోజుల కిందటే అమెరికా రష్యాని హెచ్చరించింది. ఉగ్రదాడి జరుగుతుందని అప్రమత్తం చేసింది. నిఘా వర్గాల నుంచి తమకు సమాచారం అందిందని వెల్లడించింది. ఉక్రెయిన్తో యుద్ధం కొనసాగిస్తున్న సమయంలో మాస్కోలో ఇలా ఉగ్రదాడి జరగడం సంచలనమవుతోంది. Crocus City Hallలో దాడి జరిగిన నిముషాల్లోనే అధ్యక్షుడు పుతిన్కి సమాచారం అందించినట్టు అధికారులు వెల్లడించారు.


## ఉత్తమ అవార్డులు పొందిన ఆర్టీసీ కార్మికులు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ డిపోకు చెందిన ఐదుగురు ఆర్టీసీ కార్మికులు హైదరాబాద్ ఈ డి పురుషోత్తం నాయక్, నల్గొండ ఆర్ ఎం. శ్రీదేవి చేతుల మీదుగా శనివారం నల్గొండలో ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ అటెండెన్స్, మాస్టర్, కే ఎం పి ఎల్,ఈ పి కే లో ఉత్తమ ఫలితాలు కనబరిచినందుకు గాను ఈ అవార్డుకు అర్హత సాధించినట్లు దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు, ధ్రువీకరణ పత్రం, మరియు నగదు అందజేశారని తెలిపారు.అవార్డు పొందిన కృష్ణారెడ్డి డ్రైవర్, సోమ నరసయ్య కండక్టర్, ఎండి హఫీజ్ కండక్టర్, ఎండి యాకూబ్ అలీ మెకానిక్, ఎండి ముగీమ్ మెకానిక్ లకు డిపో మేనేజర్ మరియు అసిస్టెంట్ మేనేజర్, డిపో సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాస్థాయిలో అవార్డులు పొందడం చాలా గర్వంగా భావిస్తున్నట్లు, ముందు ముందు తమ విధులు సక్రమంగా నిర్వహించి జిల్లాలోనే దేవరకొండ డిపోకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తానని అవార్డు గ్రహీతలు తెలిపారు.

## ABVP ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



జయభేరి, దేవరకొండ :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్,ల వర్ధంతి సందర్భంగా మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్ధంతి నివాళులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏబీవీపీ నాయకులు, కళాశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుందని,రోమాలు నిక్కబొడుచుకుంటాయని అన్నారు. చిన్నతనం నుంచి స్వాతంత్ర కాంక్షతో రగిలిపోయి బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి భరతమాత కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడని గుర్తు చేశారు. ఈ ముగ్గుర్ని ఉరి కొయ్యల ముందు వరుసగా నిలబెట్టగా,వీరు ఏ మాత్రం అధైర్యపడకపోగా చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించారని, భరత మాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడం కోసం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగం చేసిన రోజును షహీద్ దివాస్గా జరుపుకొంటారని,ఈ వీరుల త్యాగాలను గుర్తు చేసారు.దేశ స్వాతంత్ర్యోద్యమంపై చెరగని ముద్ర వేసిన విప్లవకారుడిగా పేరొందిన భగత్ సింగ్ పంజాబ్లోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907, సెప్టెంబరు 28న జన్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి లింగాల రాకేష్, యలమల గోపీచంద్, నగర వైస్ ప్రెసిడెంట్ అంకురి శ్రీకాంత్, కళాశాల అధ్యక్షుడు దమ్మీజు అమితేజ్, సిద్ధు, రాము, భరత్ కళాశాల గర్ల్స్ ఇంచార్జ్, రేణుక, సంగీత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డబ్బులపై నిఘా

జయభేరి, హైదరాబాద్, మార్చి 23:

లోక్సభ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. డబ్బు ప్రభావంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పలు జిల్లాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. వచ్చే పోయే వాహనాల్లో ఎలాంటి అనుమానంగా కనిపించినా ఆపి మరి జల్లెడ పడుతున్నారు.లెక్కలేని నగదు, పత్రాలు కనిపిస్తే వెంటనే స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ శివారులో చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. కారులో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 2 లక్షల 50 వేల ఒక వంద రూపాయలను పోలీసులు సీజ్ చేస్తున్నారు.నల్గొండ జిల్లాలోని డిండి చెక్ పోస్టు వద్ద కూడా వాహన తనిఖీలు చేసిన పోలీసులు సరైన పత్రాలు లేని రూ.2.44 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. సూర్యాపేటలో కూడా తిరుమలగిరి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేయగా.. సరైన పత్రాలు లేని రూ. 2.51 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండలోని నార్కట్పల్లిలో వాహన తనిఖీల్లో సరైన పత్రాలు లేని రూ.10 లక్షలు స్వాధీనం చేసుకున్నారుమిర్యాలగూడ రైల్వే స్టేషన్లో ఐదు కేజీల వెండి పట్టుకున్నారు. సరైన పత్రాలు లేని ప్రయాణికుడి నుంచి 5 కేజీల వెండిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొమురం భీం జిల్లాలో జైనూర్ మండలం జనగాం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ముగ్గురు వేరువేరు వ్యక్తుల నుంచి రూ.2,45,000 నగదు సీజ్ చేశారు.వాహనాల తనిఖీల్లో హవాలా డబ్బు గుట్టురట్టు చేశారు పోలీసులు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్లో భారీగా హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఎస్ఓటీ టీమ్ రూ. 17.40 లక్షలు సీజ్ చేశారు. మోటర్ సైకిల్పై తరలిస్తున్న నగదును పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన అనంతరం కేసు నమోదు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.లోక్సభ ఎన్నికల నేపథ్యంలో బేగంబజార్ టాస్క్ ఫోర్స్ అండ్ బేగంబజార్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలు తనిఖీల్లో ఒక వాహనంలో 30 లక్షలు పట్టుబడ్డాయి. ఆ డబ్బుకు ఎలాంటి పత్రాలు లేని కారణంగా బేగంబజార్ పోలీస్ స్టేషన్కి తరలించారు.

# మల్కాజిగిరి పార్లమెంటులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- భారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలుస్తుందని నేతల ప్రకటన
- కష్టపడి పని చేసి.. మల్కాజిగిరిని కేసీఆర్, కేటీఆర్ కు గిఫ్ట్ గా ఇద్దామని ప్రతిజ్ఞ

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం, పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భేతి శుభాష్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ పలు విభాగాల అధ్యక్షులు, మహిళ, యువజన నేతలు, సీనియర్ నేతలు, ఉద్యమకారులు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం. బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేద్దాం. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం సోషల్ మీడియా విస్తృతంగా పనిచేయాలి. ఎన్నికల ప్రచార షెడ్యూలు పై త్వరలోనే ప్రణాళికలు చేసుకుందాం. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనకు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి. నాయకులమంత పనిచేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేద్దాం. పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 సెగ్మెంట్లలో బీఆర్ఎస్ కు భారీ మెజారిటీ వచ్చేలా పని చేయాలి. సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..పదవి మీద వ్యామోహం ఉన్నవాళ్ళే పార్టీలు మారుతారు. ఉప్పల్ నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధినీ ప్రజలకు చెప్పాలి. మల్కాజిగిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మీ బిడ్డగా మీ ముందకు వస్తున్న నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు మల్కాజిగిరి ప్రజలకు తెలియదు. జాతీయ పార్టీల వల్ల తెలంగాణ అభివృద్ధి శూన్యం. నన్ను ఆశీర్వదించండి.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు మహిళ సోదరీమణులు, యువత కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## త్యాగానికి ప్రతీక రంజాన్

**జయభేరి, ఉప్పల్ :**

ఇఫ్తార్ విందు లో పాల్గొన్న మాజీ మంత్రి మహ్మమద్ అలీ, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి. మల్లాపూర్ డివిజన్ స్వాగత్ కన్వెన్షన్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు బద్రుద్దిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహ్మమద్ అలీ, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి యం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రభుదాస్, సాయి జెన్ శేఖర్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.





## ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 23 :**

కామారెడ్డి జిల్లా నాయుడుపేట మండలంలో జప్తి జానకంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పై అదే పాఠశాల చెందిన ఉపాధ్యాయుడు ప్రవీణ్ లైంగిక వేధింపులు గురి చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెల్లోకి వచ్చింది.స్థానిక ఎస్సై రాజు తెలిపారు. వివరాల ప్రకారం జప్తి జానకంపల్లి గ్రామంలో గురువారం షిటీం సభ్యుడు గుడ్ టచ్ బ్యాక్ టచ్ కార్యక్రమం పై అవగాహన నిర్వహిస్తుండగా విద్యార్థుల ఈ సంఘటన గురించి షీ టీం సభ్యులకు తెలిపారు.దీంతో ఎల్ఈడి డిఎస్పి ఆధ్వర్యంలో విచిత్రంగా చేపట్టి ఉపాధ్యాయునిపై ఫోక్స్, అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నాగిరెడ్డిపేట్ ఎస్సై రాజు తెలిపారు.

## మహిళలకు సకాలంలో రక్తం అందజేత

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 23 :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో సుమలత 34 రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు అత్యవసరంగా మూడు యూనిట్ల బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని వశిష్ట డిగ్రీ కళాశాల జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్,క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.వేసవికాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు తగ్గిపోవడం జరిగిందని వివిధ ఆపరేషన్ల నిమిత్తమై,గర్భిణీ స్త్రీలకు,ప్రమాద బాధితులకు తరచుగా రక్తం అవసరం పడుతుందని కావున రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.రక్తదాత శ్రీనివాస్ కి తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కేంద్రంలో టెక్నీషియన్లు జీవన్ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

## గురువులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సాహకం అందిస్తూ ఉండాలి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని SVM హోటల్ నందు జరిగిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వారి "అన్యూవల్ డే/గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్" చిన్నారుల స్నాతకొత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు.. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని తద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహకం గురువులతో పాటు తల్లిదండ్రులు అందిస్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థి విద్యార్థుల కళ ప్రదర్శనలు డాన్సులు నృత్యాలు వీక్షకులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల పాఠశాల ఎం.డి సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## బాన్సువాడ కాంగ్రెస్లో షబ్బీర్ చిచ్చు

- కాసుల బాల్రాజుకు పదవి రావడంపై పార్టీ నేతల్లో తీవ్ర వ్యతిరేకత
- తనను ఓడగొట్టిన కాసులకు ఎలా పదవి ఇస్తారని 'ఏనుగు' నిలదీత



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 23 :**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ కాంగ్రెస్లో పదవి చిచ్చు రగిలింది.షబ్బీర్ అలీ దీనికి ఆజ్యం పోశాడు. కాసుల బాలరాజుకు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ పదవిని ఇచ్చింది ప్రభుత్వం.దీనిపై బాన్సువాడ నుంచి పోటీ చేసిన ఏనుగు రవీందర్రెడ్డి తన అనుచరులతో గాంధీ భవన్లో లొల్లి చేయించాడు.తన ఓటమికి ప్రధాన కారణమైన కాసుల బాల్రాజు బీఆరెస్ నేతలు పోచారం శ్రీనివాస్రెడ్డి,పోచారం భాస్కర్రెడ్డిలతో అంటకాగి పార్టీకి ద్రోహం చేశాడని ఆరోపించాడు ఏనుగు.అలాంటి నేతకు షబ్బీర్ అలీ పనిగట్టుకుని పదవిని ఎలా ఇప్పించుకుంటాడని భగ్గుమన్నాడు.ఈ వివాదం ఇప్పుడు గాంధీభవన్లో ప్రకంపనలు రేపుతోంది. బాన్సవాడ కాంగ్రెస్లో కల్లోలం కలిగిస్తోంది.ఇప్పటికే అక్కడ పూర్తిపట్టుసాధించేందుకు ఏనుగు రవీందర్రెడ్డి ప్రయత్నం చేస్తుండగా కాసుల బాల్రాజుకు పదవి ఇవ్వడాన్ని జీర్ణించుకోవడం లేదు.షబ్బీర్ అలీ కావాలనే పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తున్నాడని బాహాటంగానే ఏనుగు రవీందర్రెడ్డి విమర్శిస్తున్నాడు.

## నేటి విద్యార్థులు యువత భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలి

- ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 93వ వర్థంతి కార్యక్రమం

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లు భారత దేశ స్వతంత్రం కోసం వీరోచిత పోరాటాలు నిర్వహించారని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమి కొట్టడం కోసం ప్రాణాలకు తెగించి పోరాడి ఉరికంబాన్ని సైతం ముద్దాడి ప్రాణాలర్పించారని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ప్రజలకు అందించి గొప్ప విప్లవ పోరాటాన్ని నడిపి ఈ దేశంలో సమ సమాజాన్ని నిర్మించాలన్న భగత్ సింగ్ ఆశయాలను నేటి విద్యార్థులు యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు. అదేవిధంగా భగత్ సింగ్ కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని,పాఠ్య పుస్తకాలలో వీళ్ళ జీవిత చరిత్రలను ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణికంఠ, సాయికృష్ణ, విష్ణు, శ్రీకాంత్, రాజ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## మైనారిటీ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

- ప్రిన్సిపల్ పి. వెంకట్ రాములు



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 23 :**

కామారెడ్డి జిల్లా లింగంపేట్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల లింగంపల్లి ఖుర్దు లోగల 2024 25 విద్యా సంవత్సరానికి గాను ఆన్ లైన్ అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 2023 24 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. 5వ తరగతిలో 40 సీట్లకు గాను 30 సీట్లు మైనారిటీలకు 10 సీట్లు రిజర్వేషన్ ప్రకారం నాన్ మైనారిటీలకు కేటాయించడం జరుగుతుందన్నారు. 6, 7, 8 తరగతుల్లోనూ పరిమిత సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని వాటికి కేవలం ముస్లిం మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్స్ ఈనెల 31 వరకు పొడిగించినట్టు తెలిపారు. ఆఫ్ లైన్ లో కూడా అడ్మిషన్ తీసుకుంటామని చెప్పారు. పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాం స్పోర్ట్స్ డ్రెస్, ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన బోధన ఉచిత భోజన వసతి ఉంటుందన్నారు. ముస్లిం విద్యార్థులకు ఉర్దూ అరబ్బీ ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. విద్యార్థుల బట్టలు ఉతకడానికి ధోబి సౌకర్యం ఉందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులతో తల్లిదండ్రులు దరఖాస్తు చేయించాలని, వివరాలకు 7995057919, 9440228779 నంబర్లకు గాని, పాఠశాలలో గాని సంప్రదించాలని కోరారు.

## అన్నదానం మహా గొప్ప కార్యక్రమం

- 600 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉంది.
- డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)

**జయభేరి, హైదరాబాద్ :**

టీఎన్జీఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఈరోజు మెహదీనవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. తన తల్లిదండ్రుల పేరు మీద చేస్తున్న కార్యక్రమాలు చాలా తక్కువ, భగవంతుడు తనకు ఇచ్చిన దాన్లో నిరుపేదలకు సహాయం చేయడము తన తల్లిదండ్రుల కోరిక అని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, బుల్లిగిద్ద శంకర్, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ చవుస్, మొహమ్మద్ అబ్దుల్ ముస్తఫా(గిడ్డు) పాల్గొన్నారు.



# తేనెటీగలు పువ్వుల నుండి మకరందాన్ని సేకరిస్తున్నట్లుగా పౌరుల నుండి పన్నులు వసూలు

- న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్, భారత సుప్రీంకోర్టు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే జాతీయ పన్నుల సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ముంబై హైకోర్టు న్యాయమూర్తిగా తన వ్యక్తిగత అనుభవాలను, సెక్షన్ 69 కింద GST యొక్క అరెస్టు నిబంధనలపై మరియు GST చట్టంలోని సెక్షన్ 83 కింద ఆస్తి అటాచ్మెంట్ నిబంధనలపై మైలురాయి. వ్యాపారం కుంటుపడని విధంగా జీఎస్టీ అధికారులు అధికారాన్ని ఉపయోగించాలని పేర్కొన్నారు.
- తేనెటీగలు పువ్వుల నుండి మకరందాన్ని సేకరిస్తున్నట్లుగా, సున్నితంగా, నొప్పిని కలిగించకుండా పౌరుల నుండి పన్నులు వసూలు చేయాలి.. అతిథిగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ అలోక్ ఆరాధే

**జయభేరి, హైదరాబాద్, మార్చి 23:**

నగరంలోని రెడ్ హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐలో శనివారం జాతీయ పన్ను సదస్సు జరిగింది. తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ (FTCCI) మద్దతుతో 49 ఏళ్ల ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ (AIFTP), సౌత్ జోన్ ద్వారా దీనిని నిర్వహించారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ముఖ్య అతిథిగా, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఏఐఎఫ్‌టీపీ ఆఫీస్ బేరర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.

జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తన ప్రధాన ఉపన్యాసం ఇస్తూ ముంబై హైకోర్టు న్యాయమూర్తిగా తన వ్యక్తిగత అనుభవాలను, సెక్షన్ 69 కింద GST యొక్క అరెస్టు నిబంధనలు, GST చట్టంలోని సెక్షన్ 83 ప్రకారం ఆస్తి అటాచ్మెంట్ నిబంధనలపై మైలురాయి తీర్పులను పంచుకున్నారు. 400 మందికి పైగా న్యాయవాదులు, ట్యాక్స్ ప్రాక్టీషనర్లు, ట్యాక్స్ కన్సల్టెంట్లతో నిండిన హాల్‌కు ముంబై హైకోర్టులో న్యాయమూర్తిగా అరెస్టుపై తన అనుభవాలను వివరించారు. దేశంలోని ఏ కోర్టు కూడా అరెస్టయిన వారికి బెయిల్ ఇవ్వనప్పటికీ, ఒక వ్యక్తిని అరెస్టు చేసే అధికారం ఉన్న అధికారులు ఆ వ్యక్తిని అరెస్టు చేయడానికి ముందు కారణాన్ని కూడా నమోదు చేయాలనే సూత్రం ఆధారంగా మేము బెయిల్ మంజూరు చేశామని ఆయన అన్నారు. ముంబై హైకోర్టులో ఆయన ఇచ్చిన తీర్పు ఆస్తి అటాచ్‌మెంట్‌పై బెయిల్ మంజూరు చేయడంలో ఇలాంటి తీర్పులకు మార్గం సుగమం చేసింది. ఇది వ్యక్తి యొక్క గోప్యత హక్కును ఉల్లంఘిస్తుందని, దానిని సంబంధిత అధికారి చాలా న్యాయంగా ఉపయోగించాలని ఆయన పేర్కొన్నారు. జిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 69, 83తో పోల్చితే మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 (పిఎమ్‌ఎల్‌ఎ) నిబంధనను ఆయన గుర్తుచేసుకున్నారు. అధికారులకు ఇచ్చిన ఈ కఠినమైన చట్ట నిబంధనలు వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. వ్యాపారం కుంటుపడకుండా అధికారాన్ని వినియోగించుకోవాలని కూడా ఆయన పేర్కొన్నారు.

ఉజ్జల్ భుయాన్ మాట్లాడుతూ.. స్వస్థలం లాంటి హైదరాబాద్‌కు తిరిగి రావడం ఎప్పుడూ ఆనందదాయకమని అన్నారు. ఈ ప్రదేశంలో నాకు తీపి జ్ఞాపకాలు ఉన్నాయి. తెలంగాణ ప్రజలు దయతో ఉన్నారని అన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే మాట్లాడుతూ.. పన్ను అనేది పౌర సమాజానికి కీలకమైన స్తంభమని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నడపడానికి ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. ఇది సమాజం యొక్క సామాజిక, ఆర్థిక వృద్ధిని నెరవేరుస్తుంది. పన్ను అనేది విస్తారమైన అంశం. ఇది సంక్లిష్టమైనది, వేగంగా మారుతున్నది. ప్రాచీన భారతీయ బహు శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త, ఆర్థికవేత్త, న్యాయనిపుణుడు, రాజ సలహాదారు అయిన చాణక్యను ఉటంకిస్తూ, తేనెటీగలు పువ్వుల నుండి తేనెను సేకరిస్తున్నట్లుగా, సున్నితంగా, నొప్పిని కలిగించకుండా పౌరుల నుండి పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. సమంజసమైన, గౌరవప్రదమైన అభ్యాసం ద్వారా ప్రజా శ్రేయస్సు యొక్క పురోగతి కోసం ఈ సదస్సు సమర్థవంతంగా ఆలోచనలను ఇచ్చిపుచ్చుకోవాలని మరియు సామూహిక వివేకాన్ని ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 8 ఏళ్ల విరామం తర్వాత హైదరాబాద్‌లో సదస్సు నిర్వహించారు. సెక్షన్ 43బి (హెచ్)ని అర్థం చేసుకోవడం గురించి చర్చించిన ఇతర విషయాలతోపాటు కాన్ఫరెన్స్ 1.4.2021 నుండి సెక్షన్ 147, 148 ఎ వెల్ కమ్ బ్లిస్ లేదా మారువేషంలో ఉన్న బానే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, U/s 16 (2), 16 (4) & GST కింద ఇటీవలి ల్యాండ్‌మార్క్ నిర్ణయాల విశ్లేషణ చేయడం జరిగింది. కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ నాగేష్ రంగి స్వాగత ప్రసంగం చేస్తూ 21వ శతాబ్దపు నిరక్షరాస్యులు చదవడం, రాయడం రాని వారు కాదని, నేర్చుకోని, తిరిగి నేర్చుకోని, మళ్లీ నేర్చుకోలేని వారేనని అన్నారు. చాలా ఏళ్ల విరామం తర్వాత నగరంలో జాతీయ సదస్సు వచ్చింది. ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై అవగాహన కల్పించడం ఈ సదస్సు ఉద్దేశం. 2026 సంవత్సరం AIFTP యొక్క స్వర్ణోత్సవ సంవత్సరం. ఎఫ్‌టిసిసిఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్ మాట్లాడుతూ.. మారుతున్న చట్టాల్లోని పరిణామాలతో పన్నుల గురించిన చట్టాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే ఈ సదస్సు అని అన్నారు. అనేక రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణ లో జీఎస్టీ టర్నోవర్ పరిమితిని రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షలకు పెంచాలని ఎఫ్‌టీసీసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె నర్సింగరావు మాట్లాడుతూ.. భారతదేశ వ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారన్నారు. ప్రత్యక్ష, పరోక్ష చట్టాల చుట్టూ ఉన్న చట్టాలు, సమస్యలపై సదస్సు ముగింపు సందర్భంగా ప్రతినిధులకు లోతైన అవగాహన వారుతుందని AIFTP సౌత్ జోన్ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాస్ ఆకాంక్షించారు. పన్ను అమలు సంక్లిష్టమైనది. వాటిని సరళీకృతం చేయాలి. కాన్ఫరెన్స్ యొక్క థీమ్ "పన్నులలో చట్టపరమైన & నైతిక కొలతలు". FTCCI యొక్క GST, కస్టమ్స్ కమిటీ ఛైర్మన్ ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. GST యొక్క ఎన్నో మా జ్ఞాపకాలు ఇప్పుడు 7 సంవత్సరాల ప్రయాణంలో ఉన్నాయి. GST ప్రాక్టీషనర్లు GST అప్పీలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. ఇది చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. ఇది అప్పీలేట్ స్థాయిలో GST సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక అధికారాన్ని సూచిస్తుంది. AIFTP జాతీయ ఉపాధ్యక్షుడు సమీర్ S. జానీ 3es గురించి మాట్లాడారు. విద్య, నైతికత, నైపుణ్యం వృత్తికి ఒక మార్గం. టాక్స్ ప్రాక్టీషనర్‌గా, మేము ప్రభుత్వ ప్రయత్నాలకు అనుబంధంగా ఉంటాము. హైదరాబాద్‌లో చివరిసారిగా 2015లో సదస్సు జరగ్గా.. 8 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు సదస్సు నగరానికి వచ్చింది. ఈ కాన్ఫరెన్స్‌ల ద్వారా మీరు సంపాదించిన జ్ఞానాన్ని మిగిలిన సోదరులకు అందించాలి. మీ వృత్తికి మీరు చేయగలిగిన గొప్ప సహాయం అవుతుంది అని నారాయణ్ పి. జైన్, నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ నిఫ్ట్వ పార్టిసిపెంట్‌లకు చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా, వృత్తికి చేసిన సేవలకు గుర్తింపుగా కొంతమంది సీనియర్ సభ్యులను AIFTP సత్కరించింది. ఈసావనీర్‌ను కూడా విడుదల చేశారు. సిఎ పి సాంబ మూర్తి, సిఎ కె రాజేంద్ర ప్రసాద్, శ్రీ ఎం శ్రీనివాస్, రిటైర్డ్., తమిళనాడు & పాండిచ్చేరికి జిఎస్‌టి ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్, సిఎ వి సుధీర్ తదితరులు సదస్సుకు హాజరయ్యారు.











# మల్కాజిగిరి పార్లమెంటు ఖచ్చితంగా గెలువాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశ నిర్దేశం

**జయభేరి, మేడిపల్లి :**

కాంగ్రెస్ పార్టీ సిటింగ్ స్థానమైన మల్కాజిగిరి పార్లమెంటు ఖచ్చితంగా గెలిచి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నాడు పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి పట్నం సునిత మహేందర్ రెడ్డితో కలిసి మల్కాజిగిరి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కి భారత రత్న ప్రకటించాలి

- కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి, జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి.
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి.
- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్పూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి.
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్




**జయభేరి, మేడిపల్లి :**

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ మాట్లాడుతూ.... భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. మర్చి 23, 1931 రాత్రి 7:30 గంటలకు అసువులు బాశారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది. వారి స్పూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు అరవింద్, బన్నీ, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర్రంలో వ్యవసాయ పంటలను పరిశీలించిన అధికారులు



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 23 :**

రాజంపేట గ్రామంలో వ్యవసాయ పంట పొలాలను వ్యవసాయ అధికారులు శనివారం పరిశీలించారు.అకాల వర్షంతో,ఈదురు గాలులతో కూడిన వర్షం మరియు వడగళ్ల వాన తో నష్టపోయిన పంట పొలాలను సర్వే నంబర్ వారీగా సర్వే చేసారు.వర్షంతో కూడిన ఈదురు గాలుల వలన వరి,మొక్కజొన్న,కూరగాయ పంట మొక్కలు నేలపై పడిపోవడం జరిగిందని అన్నారు. వర్షం బాగా పడిన చోట మురుగునీరు కాలువలు తీయడం వల్ల పంటకు కొంత నష్టం జరగకుండా అరికట్టవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుప్రజ్యోతి మాట్లాడుతూ నష్టపోయిన రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని,అలాగే ప్రతి రైతు నుండి వివరాలు సేకరించి నివేదిక పంపిస్తామని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్,గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలి
- టియు డబ్ల్యూ జే (ఐ జే యు) సూర్యాపేట జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ
- టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన సూర్యాపేట జిల్లా కమిటీ



**జయభేరి, సూర్యాపేట :**

మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తున్నదని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడా లని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు అనుబంధం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్ట్ షాహిద్ భగత్ సింగ్, శివరాం రాజ గురు, సుఖదేవ్ థాపర్ లు అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతి ని పురస్కరించుకొని చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన, నిరసన కార్యక్రమాల డిమాండ్స్ డే పిలుపులో భాగంగా సూర్యపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు ఆందోళన జరిపి నిరసన వ్యక్తం చేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు, పేద ప్రజల పట్ల అనేక కథనాలు రాసి సమస్యలను పరిష్కరించడంలో సాయం అందిస్తున్న జర్నలిస్టులు నిత్యం సమస్యల సుడిగుండంలో కాలిపోతున్నారని వాపోయారు. బ్రిటీష్ పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించాలనే తపన, కసితో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి, బ్రిటీష్ అధికారులను ఎదిరించి పార్లమెంటులోనే బాంబులు వేసి, ప్రాణాలను బలిపెట్టి అసువులు బాసి అమరత్వం పొందిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవు లు స్వేచ్ఛ కోసం చేసిన త్యాగం నేటికీ ఏనాటికి మరువరానిదని కొనియాడారు. స్వాతంత్రం పొంది స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా జర్నలిస్టులు సంక్షేమం, హక్కుల విషయంలో కేంద్రంతో కొట్లాడాల్సి రావడం మీడియా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయకుమార్ జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి తల్లాడ చందన్, జిల్లా ఉపాధ్యక్షులు దేవరశెట్టి వేణుమాధవ్, వల్లపట్ల రవీందర్, షేక్ రషీద్, ఉయ్యాల నరసయ్య పల్లె మని బాబు, రమేష్, నజీర్ జహీర్, రామచంద్ర రాజు, వల్దాస్ ప్రవీణ్ కుమార్, నకిరేకంటి సైదులు, వెంకటేష్, విక్రమ్ నాయక్, కంఠం గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఆధ్వర్యంలో ధూపాటి శ్యాంబాబు, దుర్గం బాలు, తప్పి అనిల్, చిలుకల చిరంజీవి, ప్రభు కుమార్, వెంకట్ గౌడ్ లు ఈ నిరసన కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు.



# జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోలా శ్రీకాంత్ గౌడ్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 23 :**

కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోలా శ్రీకాంత్ గౌడ్,ఉపాధ్యక్షులుగా చింతల గోపి,ప్రధాన కార్యదర్శిగా బండారు సురేందర్ రెడ్డి,ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది అమృత రావు శనివారం తెలిపారు. అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా మోహన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సలీం,సందీప్ రెడ్డి,అన్సర్ అలీ,షబానా,కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్టు ఎన్నికల కోసం ఈ నెల 16 న తేదీన నోటిఫికేషన్ జారీ అయిందన్నారు.పై పోస్టులకు గాను ఒకటే నామినేషన్ దాకలు కావడంతో కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యవర్గం ఒక సంవత్సరం పాటు కొనసాగుతున్నదన్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు పొందేవిదంగా ఉంటామన్నారు.

# టెట్ ఫీజు డబుల్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 23**

తెలంగాణలో 'టెట్ ' అభ్యర్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద షాకిచ్చింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) దరఖాస్తు ఫీజులను భారీగా పెంచింది. టెట్కు సంబంధించి గతంలో ఒక పేపర్కు రూ.200 ఫీజు ఉండగా... దాన్ని రూ.1000కి పెంచింది. ఇక రెండు పేపర్లు రాసే అభ్యర్థులకు గూబ గుయ్యిమనిపించింది.. గతంలో రూ.300 గా ఉన్న ఫీజును ఏకంగా రూ.2,000కు పెంచేసింది. ఈ మేరకు టెట్కు సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్ను మార్చి 22న విడుదల చేసింది. టెట్ ఫీజుల వివరాలు, అర్హతలు, తదితర అంశాలను వెల్లడించింది. రాష్ట్రంలో మార్చి 15న టెట్ 2024 నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. మార్చి 27న దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకానుంది. అర్హతలున్నవారు ఏప్రిల్ 10 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు మే 15 నుంచి హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 11.30 వరకు పేపర్1, మధ్యాహ్నం 2 నుంచి 4.30 వరకు పేపర్2 పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను జూన్ 12న విడుదల చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

**అర్హతలివే :** టెట్ పేపర్1కి డీఈడీ అర్హత ఉండాలి. ఇంటర్లో జనరల్ అభ్యర్థులకు 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలి.. అభ్యర్థులు 2015లోపు డీఈడీ చేసిఉంటే జనరల్ అభ్యర్థులకు ఇంటర్లో 45 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉన్నా అర్హులే. టెట్ పేపర్2కి డిగ్రీ, బీఈడీ ఉండాలి. జనరల్ అభ్యర్థులకు డిగ్రీలో 50 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు ఉండాలి. 2015లోపు బీఈడీ అయితే జనరల్కి 50 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉన్నా అర్హులే. సర్వీస్ టీచర్లు కూడా టెట్ రాయవచ్చు.

**పరీక్ష విధానం:** టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్1, 150 మార్కులకు పేపర్2 నిర్వహించనున్నారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు 60 మార్కులు కేటాయించారు.

# దేవుడి విగ్రహాలు దొంగిలించిన దొంగలు

**జయభేరి, రంగారెడ్డి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామ సమీపంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చోరీ జరిగింది.లక్ష్మీనర్సిహ్మా స్వామి వారి పంచలోహ విగ్రహాలు ఎత్తుకెళ్లారు గుర్తు తెలియని దుండగులు, వీటి విలువ సుమారుగా లక్ష రూపాయల మేర ఉంటుందని ఆలయ చైర్మన్ కృష్ణ తెలిపారు,గతంలో కూడా ఇక్కడ చోరీ జరిగిందని, తాళాలు పగలగొట్టి, హుండీ ఎత్తుకెళ్లారని, సమీపంలో తాళం చెవి ఉండడంతో దొంగలు సులువుగా ఎత్తుకెళ్లారని తెలుస్తుంది.ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మెన్ కృష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసిపి కెపివి రాజు తెలిపారు.





# మరోసారి వాయిదా పడనున్న ప్రభాస్ 'కల్కి'..?

టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'కల్కి 2898 ఏడీ' వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 09న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. తాజాగా మూవీని వాయిదా వేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తుంది. మే 09 న ఈ సినిమా విడుదల కానుంది అని ప్రకటించిన అనంతరం తెలంగాణ లోక్ సభతో పాటు ఆంధ్రప్రదేశ్ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడింది. దీంతో ఎలక్షన్ ఎఫెక్ట్ ఈ సినిమా పడునున్నట్లు సమాచారం. అలాగే ఈ చిత్ర సీజీ వర్క్స్ కూడా ఇంకా పూర్తి కాలేదని టాక్ కాగా దీనిపై వైజయంతి మూవీస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాకు మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశా పటానీ, పశుపతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది.



# 'రామాయణం' అఫీషియల్‌గా స్టార్ట్ అయ్యేది అప్పుడేనా..?



యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ రామాయణం. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.
లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ యొక్క మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



# ఆ నటి వేధిస్తోంది..
## వైజాగ్ పోలీసులకు రిటైర్డ్ ఉద్యోగి ఫిర్యాదు

స్నేహితురాలి ఇంట్లో కిలో బంగారం కొట్టేసి దొరికిపోయిన సినీ నటి సౌమ్యశెట్టిపై తాజాగా మరో కేసు నమోదైంది. చోరీ కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన సౌమ్య శెట్టి తమను వేధిస్తున్నదని రిటైర్డ్ పోస్టల్ శాఖ మాజీ ఉద్యోగి జనపాల ప్రసాద్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోషల్‌మీడియాలో రకరకాల పోస్టులు పెట్టడంతో పాటు, వివిధ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సౌమ్య తీరుతో తన కుటుంబం, తన కుమార్తె కుటుంబం మానసిక క్షోభను అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో సౌమ్య శెట్టితో పాటు ఆమె తల్లి, భర్త బలరాంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అయితే తాను చోరీ చేయలేదని.. మౌనిక కుటుంబసభ్యులే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సౌమ్య సోషల్‌మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేసింది. తాను మౌనిక ఇంటికి వెళ్లి.. కంగారుగా బయటకు వచ్చినట్లు చెబుతున్న వాళ్లు.. సీసీ టీవీ ఫుటేజీని ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించింది. నాలుగుసార్లు వాళ్ల ఇంటికి వెళ్తే ప్రతిసారి తనకు సెండాఫ్ ఇచ్చేందుకు కిందకు రాలేదా? అని నిలదీసింది. తన డాడీ వెనకాల దాక్కొని మౌనిక డ్రామాలు చేస్తుందని మండిపడింది. తనపై వేసిన నిందలపై న్యాయపోరాటం చేస్తానని.. తన నిజాయితీని నిరూపించుకుంటానని స్పష్టం చేసింది.

**అసలేం జరిగిందంటే..**

వైజాగ్‌కు చెందిన సౌమ్య శెట్టికి యాక్టింగ్, సినిమాలు అంటే పిచ్చి. ఆ ఆసక్తితోనే పలు షార్ట్ ఫిలింస్‌లో నటించింది. చిన్న చిన్న సినిమాల్లోనూ ఆమెకు ఛాన్స్‌లు వచ్చాయి. యువర్స్ లవింగ్లీ, ది ట్రిప్ సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేసుకుంటూ సినిమా అవకాశాల కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఇలా ఆడిషన్స్ ఇస్తున్న సమయంలోనే వైజాగ్‌లోని దొండపర్తి బాలాజీ మెట్రో అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెంబర్ 102లో పోస్టల్ శాఖ రిటైర్డ్ ఉద్యోగి జనపాల ప్రసాద్ బాబు తన కూతురు మౌనికతో ఆమెకు పరిచయం ఏర్పడింది. 2016లో ఏర్పడిన ఈ పరిచయం కాస్త తరచూ వాళ్ల ఇంటికి వెళ్లే వరకూ వచ్చింది.
ఆ చనువుతో ఇంట్లో పరిసరాలన్నీ స్కాన్ చేసిన సౌమ్యకు.. మౌనిక ఇంట్లో ఉన్న కిలో బంగారం కంటపడింది. దీంతో ఎలాగైనా ఆ బంగారం కొట్టేయాలని అనుకున్న సౌమ్య.. మౌనిక ఇంటికి వెళ్లినప్పుడల్లా నేరుగా బెడ్‌రూంలోకి వెళ్లి.. బాత్‌రూం వాడుకుంటానని చెప్పి గంటలు గంటలు గడిపేది. ఇలా రెండు మూడు సార్లు చేసిన సౌమ్య.. ప్రతిసారి తన చేతివాటం ప్రదర్శించింది. విడతల వారీగా కిలో బంగారం కొట్టేసింది. కూల్‌గా గోవాకు చెక్కేసింది. మౌనిక కుటుంబసభ్యులు ఫిబ్రవరి 23 యలమంచిలోని బంధువుల వివాహానికి వెళ్లేందుకు రెడీ అయ్యారు. ఈ క్రమంలో బంగారు నగల కోసం బీరువా లాకర్ తెరవగా అందులో ఆభరణాలు కనిపించలేదు. దీంతో కంగారుపడిపోయిన మౌనిక తండ్రి ప్రసాద్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు.. క్లూస్ టీమ్ సహాయంతో బీరువాపై ఉన్న ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించింది.
అలాగే ప్రసాద్‌బాబు, మౌనికను విచారించగా ఇటీవల వాళ్లింటికి వచ్చిన పలువురిపై అనుమానం ఉందని తెలిపారు. దీంతో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి 11 మంది అనుమానితులపై దర్యాప్తు చేపట్టారు. వీరిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలోనే హీరోయిన్ బండారం బయటపడింది. సౌమ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమె నుంచి 74 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని మౌనిక కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ కేసులో సౌమ్య ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com